**ఆంధ్రవాహిని (అట్లాంటా) నిర్వహించిన 1988 శ్రీరామనవమి కథల పోటీలో సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథ**

# ది థ్రెడ్ ఆఫ్ లవ్

—వేమూరి కృష్ణ

**ఆరోజు రాజశేఖర్ చాల చిరాగ్గా వున్నాడు. అతనికి ఏమీ తోచటం లేదు. అతని మనసు ఏమీ తోచ నివ్వటం లేదు. ఎప్పుడూ హుషారుగా వుండే అతను దిగాలుగా, మూడీగా వుండటం చూసి అతని భార్య సంగీత కలవరపడింది. ఎన్నడూ చూడని భర్త అప్రసన్నత ఆ రోజున చూసిన సంగీత భర్తతో ఎలా మాటలు కలపాలో తెలీక –**

''టిఫిన్ తింటారా...... కాఫీ తాగుతారా?'' అని పొడిగా అడిగింది.

''నువ్వసలు నన్ను ప్రేమించావా', నిజంగా నా మీద ప్రేముండే నన్ను పెళ్ళి చేసుకున్నావా?'' అడగటానికి సిగ్గుపడుతున్నట్టు అడిగాడు. అయినా పెళ్ళయి రెండు సంవత్సరాల తర్వాత యిటువంటి అనుమానం రావటానికి వెనక...

** ** **

### రాజశేఖర్ చెప్పిన కథ

నాకు సంగీతతో పెళ్ళయి దగ్గర దగ్గరగా రెండు సంవత్సరాలవుతుంది. ఇప్పటివరకు మేమెంతో అన్యోన్యంగా గడిపాము. సంగీత నా ప్రాణం, ఊపిరి. సంగీత అందమైందే కాదు, చాల తెలివైంది కూడా. అటువంటి వాళ్ళని భార్యగా పొందినవాళ్ళు నిశ్చింతగా జీవించెయ్యచ్చు. ఆమెకే కనుక సర్వాధికారాలు యిస్తే ఓ 'సింకింగ్' కంపెనీ 'బ్లూ చిప్' కంపెనీగా చేయగలదు అనిపిస్తుంది ఆమె తెలివితేటలను గమనిస్తే. ఆమె టాక్స్ ప్లానింగ్ దగ్గర నుంచి, ఫ్యూచర్ సేవింగ్స్ వరకు నన్నేమీ విసిగించకుండా చేయగలదు. ఆమెలో అలక్ష్యంగా వున్నట్టుండే ముంగురులు తప్ప, ఎప్పుడూ నిర్లక్ష్యంగా వుండదు. ఆమె రెండు సంవత్సరాలలో ఎన్నో అనుభవాలతోపాటు రకరకాల అనుభూతుల కంపోజింగు చేయించింది. అందుకు ఆమెకు నేను సదా కృతజ్ఞుణ్ణి. అటువంటిది ఆమెను అలా అడగటం నాకు చిన్నతనం అనిపించింది. అయినా అడిగానంటే అది ఈ రోజు మధ్యాహ్నం జరిగిన సంఘటన. పంచవర్ల్లో నా కొలీగ్ రామచంద్ర నా దగ్గరకొచ్చి–

''శేఖర్, నేనో అమ్మాయిని ప్రేమిస్తున్నాను. ఇప్పటి వరకు ఆ అమ్మాయితో మాట్లాడలేదు. అసలు ప్రేమించిన అమ్మాయితో మాటలు ఎలా కలపాలో తెలీటం లేదు. బట్, నాకు ఆ అమ్మాయి కావాలి. ఆమె ప్రేమ కావాలి. నాకో మార్గం చెప్పరా'' అన్నాడు.

''నువ్వామెను నిజంగా పెళ్ళి చేసుకుంటున్నావా?'' అడిగాన్నేను.

''యస్, ప్రేమించి పెళ్ళి చేసుకుంటే మీలా ఆదర్శంగా గడపొచ్చు!''

''నువ్వు ఆ అమ్మాయి దగ్గర కెళ్ళి 'మీతో ముఖ్యమైన విషయం మాట్లాడాలి' అను, నూటికి తొంభై శాతం మంది 'ఓ కే' అంటారు. అప్పుడు చెప్పు 'నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీ కిష్టమైతే పెళ్ళి చేసుకుంటాను' అని. నీకేం తక్కువ. మోస్ట్ ప్రొబబ్లీ 'యస్' అంటుంది. దిసీజ్ సింపిల్'' అన్నాన్నేను.

''శేఖర్! నేను అలా చెప్పాననుకో, ఆమె నిజంగా నన్ను ప్రేమిస్తుందో లేదో తెలుసుకోలేము. ఎందుకంటే నేను పెళ్ళి చేసుకుంటానని ముందే కమిట్ అయితే పెళ్ళి చేసుకుంటాను కాబట్టి ప్రేమిస్తుంది తప్ప నన్ను నిస్వార్థంగా ప్రేమించలేదేమో,. ఎందుకంటే మన కుటుంబాల్లాంటి కుటుంబాల్లో పుట్టిన ఆడ పిల్లలు పెళ్ళిని ఓ విధమైన సెక్యూరిటీగా భావిస్తారు కనుక'' అన్నాడు రామచంద్ర.

ఆ మాటలు విన్న నాలో ఓ విధమైన 'ఇన్ సెక్యూరిటీ టువర్డ్స్ అవర్ లవ్' ఏర్పడింది. ఎందుకంటె నేను సంగీతతో మాట్లాడిన మొట్టమొదటి వాక్యం ''మిమ్మల్ని ప్రేమిస్తున్నాను, యిష్టపడితే పెళ్ళి చేసుకుంటాను'' గుర్తొచ్చింది. గుర్తొచ్చి నా మనసు 'లాజికల్'గా ఆలోచించటం మొదలెట్టింది. సంగీత ఓ మధ్యతరగతి కుటుంబంలోంచి వచ్చింది. వాళ్ళది పెద్ద సంసారం. నేను తనని పెళ్ళి చేసుకుంటాననగానే 'రేపు చెప్తా' నంది. నన్ను నిజంగా ప్రేమించేది ఐతే నేనడగ్గానే

జయరామ్ పబ్లికేషన్స్‌వారి ఆనంద నవలా చంద్రిక పోటీలో బహుమతి పొందిన

నందం రామారావు నవల

సిరిసిరిమువ్వ

త్వరలో ప్రారంభం

చెప్పి వుండేది. తరువాత రోజు "మిమ్మల్ని నేను కూడ ప్రేమిస్తున్నా" ననటం...దట్ మీన్స్ లాభనష్టాలను బేరీజు వేసుకునుంటుందా? నన్ను ప్రేమించటంవల్ల, నేను పెళ్ళిచేసుకోవటంవల్ల ఆమె యింట్లో ఆమె పెళ్ళి సమస్య 'సాల్వ్' అవుతుందనుకోవటంవల్ల నన్ను ప్రేమిస్తున్నానందా? ఛ! సంగీత అలాంటిది కాదు. ఆమెకు నేనంటే నిజమైన ప్రేమ. తెలుసుకుంటే...ఆమెనే అడిగేస్తే, జస్ట్ ఫర్ నోయింగ్; అది నాకు తప్పనిపించ లేదు. నేనిప్పటివరకు నమ్ముతున్న భావన (ఆమె నన్ను ప్రేమిస్తుంది) లాజిక్ (తర్కం) వల్ల నాశనం కాకూడదు. నేనడగగానే ఆమె "నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమించాను, ప్రేమిస్తున్నాను" అనాలి.

దట్స్ వాట్ ఐ వాంట్. అందుకే ధైర్యాన్ని కూడగట్టుకుని ఎంత వద్దనుకున్నా సిగ్గు పడుతూ అడిగాను.

"నువ్వసలు ప్రేమించావా! నిజంగా నా మీద ప్రేముండే పెళ్ళికి ఒప్పుకున్నావా" అని.

** ** **

సంగీత చెప్పిన కథ:

ఈ వేళ సాయంత్రం ఆయన చాలా యిండిఫరెంట్‌గా వున్నారు. ఎప్పుడూ సరదాగా వుండే మనిషి సీరియస్‌గా వుండటం నాకు అదోలా అనిపించింది. ఆఫీసులో బాస్‌తో ఘర్షణ పడ్డారేమో అనుకున్నాను. మా రెండేళ్ళ కాపురంలో ఇలా వుండే మా ఆయనతో మాట్లాడటం నాకు కొత్త. అందుకే ఎలా మాటలు కలపాలో తెలీక ఎలాగైనా కలపాలని –

"టిఫిన్ తింటారా, కాఫీ తాగుతారా" అని అడిగాను.

ఆయన వెంటనే సీరియస్‌గా మొహం పెట్టి – "నన్ను నువ్వసలు ప్రేమించావా, నిజంగా నా మీద ప్రేముండే పెళ్ళికి ఒప్పుకున్నావా" అని అడిగారు.

ఆయనసలు నన్ను అలా ఎందుకడిగారో, ఎలా అడగగలిగారో ఆలోచించే శక్తికోల్పోయాను. ప్రేమకు నిర్వచనం చెప్పు అని ఎవరైనా అడిగితే వేలాడేసే మొహం నాది. అటువంటిది ప్రేమించి పెళ్ళి చేసుకున్న మొగుడు అడిగితే ఏం చెప్పాలి? ప్రేమించుకునే (? – అప్పట్లో మేము డ్యూయెట్స్ పాడుకోలేదు కాబట్టి మాది ప్రేమ కాదా!)–కాకపోతే పార్కుల్లో గంటల తరబడి ఒకళ్ళ నొకళ్ళు చూసుకుంటూ గడిపేశాం. ఇది ప్రేమ కాదా? అసలు మా కలయిక ఓ రొటీన్ సినిమా ప్రేమ కథ. నేను ఏ ఎమ్మెస్ కాలేజీలో బియ్యే ఫైనలియర్ చదివే రోజుల్లో ఓ అబ్బాయి నాకు బాడీ గార్డులా తయారయ్యాడు. ఎప్పుడూ నావంకే చూస్తూ, నేను చూసే సరికి నేల చూపులు చూస్తూ బుద్ధుడి గెటప్‌లోకి మారిపోయేవాడు. నాకర్థమైంది అతను నాకు హైద్రాబాద్ పరిభాషలో లైనేస్తున్నాడని. నాలో ఓ విధమైన స్పందన ప్రారంభమైంది. నా చుట్టూ కూడ ఓ మగాడు పడిగాపులు పడుతూ తిరుగుతున్నాడన్న నిజం ఒక రకమైన 'థ్రిల్'– వెదర్ టు ప్రొసీడ్ ఆర్ నాట్ అన్న ఆలోచనని కలుగచేసింది. ఈ విషయం నా ఫ్రెండ్‌తో



చెప్పాను. అది సైకాలజీ స్టూడెంట్. అది చెప్పిన విశ్లేషణ విని నేను ప్రొసీడ్ అవటానికే నిశ్చయించుకున్నాను. ఇంతకీ అది చెప్పినదేమిటంటే "మిడిల్ క్లాస్ మొరాలిటీతో పెరిగిన ప్రతి అబ్బాయి ఆడ పిల్లలంటే ఓ విధమైన సిగ్గు ఏర్పరచుకుంటాడు. వాళ్ళలో 'బుద్ధు'లైతే వాళ్ళ చదువు సంధ్యలయ్యే వరకు యింకో విషయం జోలికి పోరు. పాడయిపోతామన్న భయం కావచ్చు. వాళ్ళకి జీవితంలో భద్రత ఏర్పడుతుందని రూఢి అయింతర్వాత, అంటే ఉద్యోగం దొరుకుతుందని తెలిసిన తర్వాత ఓ యింటిమేట్ ఫ్రెండ్ కోసం చూస్తారు. వీళ్ళని మనం ఈజీగా గుర్తించొచ్చు. వీళ్ళే బస్ స్టాపుల్లోను, మిగిలిన సైటింగ్ స్పాట్స్‌లోను మనలో ఒకరి వంక ఆరాధనా పూర్వకంగా చూస్తారు. వాళ్ళే ఓ అమ్మాయితో కలసి సినిమా కెళ్ళడం, షికారెళ్ళడం గొప్పగా భావిస్తారు. నాకూ ఓ గర్ల్ ఫ్రెండ్ వుందని చెప్పుకోవడం వాళ్ళకో థ్రిల్. చెప్పాను కదా! వాళ్ళకి జీవితం పట్ల భద్రత మీద గర్ల్‌ఫ్రెండ్ కన్నా ఎక్కువ యిష్టం అని. అందుకే ధైర్యం చేసి తను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళిచేసుకుని తీరుతారు. లేకపోతే భవిష్యత్తులో ఎప్పుడైనా అశాంతి ప్రబలే అవకాశం వుంది కనుక."

అప్పటి నుండి నేను అతన్ని గమనించసాగాను అతను మా కాలేజి ఎదురుగా వున్న ఇంజనీరింగ్ కాలేజిలో ఫైనలియర్ స్టూడెంట్. అతనిని గురించి అదే కాలేజీలో చదివే మా కజిన్‌ను అడిగాను. అతడు చెప్పిన వివరాలు విన్న నాకు అతడు నా ఫ్రెండ్ చెప్పిన టైపే అన్పించింది. పైగా మిగతా వివరాలు కూడ సరిపోయాయి. మా ఫామిలీ వైపు నుంచి చూస్తే నా పెళ్ళి చెయ్యటం మా నాన్నకు కష్టమే. అందుకే నా వెంటపడే అతన్ని మా కజిన్ ద్వారా 'మానిటర్' చేస్తూ రెస్పాన్స్ యివ్వసాగాను. నేను ఎక్స్‌పెక్ట్ చేసిన దానికంటే ముందుగానే నా దగ్గర కొచ్చి "మిమ్మల్ని ప్రేమిస్తున్నాను, మీరిష్టపడితే పెళ్ళి చేసుకుంటాను" అన్నాడు. ఆ మాట నేను ఎదురు చూసిందే అయినా అంత తొందరగా వాస్తవానికి రావటం నాకు ఆశ్చర్యమనిపించింది. పైకి ఆనందంగా వున్నా "రేపు ఆలోచించుకుని చెప్తా"నన్నాను.



ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినం సందర్భంగా నెల్లూరు సొసైటీ ఆఫ్ సైన్స్ ఫర్ ది పీపుల్ వారు ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తున్న శ్రీమతి గౌర్. వేదికపై నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ (హైదరాబాద్) ప్రొఫెసర్ వి.కె.గౌర్, సొసైటీ అధ్యక్షుడు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎ.జగదీష్ వున్నారు.

తరువాత నన్ను నేను అంచనా వేసుకున్నాను. ఏ ...సతలకి లొంగననే నిర్ణయించుకున్నాను. నా వా...ని తెలుసుకున్నాను. నా పెళ్ళి వాళ్ళకి భారం కాకూడదనుకున్నాను. తరువాత ఆ అబ్బాయి గురించి ...కోసం మా కజిన్‌ని అడిగాను-" నిజమక్కా... అతనికి నిజంగా నువ్వంటే చచ్చేంత యిష్టం" అని చెప్పాడు.

మరుసటి రోజు "మిమ్మల్ని నేనూ ప్రేమిస్తున్నా" నని చెప్పాను. కొన్ని రోజులు ప్రేమించుకున్న (?) తర్వాత మా పెళ్ళి జరిగింది. అతని క్కావర్సిన (పెళ్ళిముందు కాబోయే పెళ్ళాంతో తిరుగుడు) వా... అతనికివ్వి నాక్కావర్సిన 'పెళ్ళి' అనే దాన్ని 'ప్రేమ' అనే ముసుగులో సాధించుకున్నాను. యస్ ఐ డిడ్ ఐ ట్రేడ్ విత్ లవ్. 'ప్రేమ'తో ఆడపిల్ల తెలివిగా ఈ ట్రేడ్ చేయగల్గితే 'పెళ్ళి' అనేది ఓ సమస్య కాదు. కాని ఈ చిన్న తర్కం బంగారం లాంటి మా కాపురాన్ని కూల్చ కూడదు. అందుకే ఆయనతో "మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను" అని అందంగా చెప్పదల్చుకున్నాను.

** ** **

ఉపసంహారం:

వెంటనే మామూలు మూడ్‌లోకి వచ్చింది సంగీత.

"భలే వారే, మిమ్మల్ని ప్రేమించకుండా ఎలా వుంటానండి! ఆ రోజు మొదటి సారి మిమ్మల్ని క్రీం కలర్ ప్యాంట్, స్నఫ్ కలర్ షర్ట్‌లో చూసినప్పుడే అనుకున్నాను, మీరే నా ఏడు గుర్రాల రాజకుమారుడని. అసలు మీకన్నా ముందే నేను-ఆడదాన్ని కదా, అందుకనే మీరడగ్గానే 'రేపు చెప్తా'నన్నాను. నా గుండె చప్పుళ్ళు వినండి ఏమంటున్నాయో, మీ పేరే నిముషానికి నూట నలభై సార్లు జపిస్తున్నాయి" అంటూ తల గుండెలకేసి అదుముకుంది సంగీత.

'యస్ సంగీతా, యు లవ్డ్ మీ, యు ఆర్ లవింగ్ మీ ' అనుకున్నాడు రాజశేఖర్. ●


NOW! NOVA

Napkins With
30% More Cellulose Absorbing Pulp
For Longer use and less frequent changes

FEEL FRESH, DRY AND CONFIDENT ALL DAY

Comfort and Hygiene
* Made on Imported Automatic Machines
* Hygieinic, Un touched by hand
* Super soft for your comfort
* Imported Cellulose pulp from U.S.A.
* Leak proof inner lining for EXTRA safety




YOU CAN FEEL IT. BY WEIGHT

NOVA NAPKINS: CHOICE OF INTELLIGENT WOMEN TO-DAY.

SAN NAPKINS PVT. LTD.
D2-45, SHANTI SIKHRA, SOMAJIGUDA, HYDERABAD-500 482 PHONE: 36760, 67553